



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

స్పందించకుంటే

కలెక్టరేట్ ముట్టడిస్తాం

- అంగన్వాడీ కార్మిక సంఘాల హెచ్చరిక - 21 వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీల సమ్మె 21వ రోజుకు చేరుకుంది. ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీ లు మ్యూజికల్ చైర్స్ ఆడి తమ నిరసనను ప్రభుత్వానికి తెలిపారు. నూతన సంవత్సరం అని చూడకుండా అంగన్వాడీలు సమ్మె శిబిరానికి చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు, ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ రెండు రోజులలో ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలపై స్పందించకుంటే కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎఐటియుసి నగర అధ్యక్షులు రామాంజనేయులు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమ్మెలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, కె.వి నారాయణ, పిఎస్.రాధాకృష్ణ లు మాట్లాడుతూ 20 రోజులుగా అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలు రోడ్లపై సమ్మెలు చేస్తుంటే కళ్ళులేని కబోదిలాగా చెవులు లేని చెవిటివాడి లాగా నోరు ఉండి మాట్లాడలేని మూగవాడిలాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ ల వైపు చూసి ఈ నూతన సంవత్సరంలో సరైన నిర్ణయం తీసుకుని అంగన్వాడీల సమస్యపై స్పందిస్తే భవిష్యత్తు ఉంటుందని, లేదంటే రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలు చేసే పోరాటాలకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 మంది అంగన్వాడీలు క్రిస్టమస్ పండగ, నూతన సంవత్సర వేడుకలు చేసుకోకుండా ఇంట్లో పిల్లలను, భర్తలను వదులుకొని రోడ్లపై అనేక రూపాలలో ఆందోళన చేస్తూ ప్రభుత్వం నిర్బంధకాండను ఎదుర్కొంటూ ఉద్యమం సాగిస్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అనేక రూపాలలో తమ మద్దతును తెలియజేస్తున్న కార్మిక సంఘాలు పార్టీలు ఉద్యోగ సంఘాలు లాయర్స్ అసోసియేషన్ లు ముందుకు వచ్చి అంగన్వాడీల సమ్మె కు మద్దతు తెలుపుతున్నారన్నారు. రూ. లక్షల జీతం తీసుకుంటున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక కార్పొరేటర్లకు మహిళల గోడు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎఐటియుసి హమాలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ఐలూ జిల్లా నాయకులు రవికుమార్, సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్, ఎం విజయ్, సిఐటియు నగర నాయకులు ఎస్.మహమ్మద్ రఫీ కె.రామకృష్ణ, అంగన్వాడీ జిల్లా నాయకులు బి రేణుకమ్మ, విజయలక్ష్మి, మీనాక్షి, పరమేశ్వరి, హైమావతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

కోడుమూరులో అంగన్‌వాడీ కార్మికులు చేస్తున్న సమ్మె 21 రోజుకు చేరిన సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల పిల్లాపాపలను వదిలిపెట్టి కుటుంబ సభ్యులకు దూరంగా తమ సమస్యలపై రోడ్డున కూర్చొని ఆందోళన చేయాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు గఫూర్‌మియ్యా, వీరన్న , ప్రాజెక్టు నాయకులు విజయభారతి, సూలమ్మ, భాగ్యమ్మ, హైమావతి, అరుణ, ఫాతిమా, రజియా పాల్గొన్నారు.

గూడూరు : గూడూరులో అంగన్వాడీ కార్మికులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అరుణ, ఇందుమతి, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ లు మాట్లాడారు.

పత్తికొండ: అంగన్వాడి టీచర్లకు ఆయాలకు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ అన్నారు. పత్తికొండ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో 21వ రోజు దీక్షలు కొనసాగిస్తూ అంగన్వాడీలు ఆయాలు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు.

ఆర్థిక బకాయిల కోసం

3న యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈనెల 3న 12 గంటలపాటు కర్నూలులో ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటిలు పేర్కొన్నారు. సోమవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పెండింగ్ బకా యిలపై ప్రభుత్వంతో తెలిపారు. ఈ ధర్నాతో ప్రభుత్వం స్పందించకుంటే జనవరి 9,10వ తేదీల్లో విజయవాడలో 36గంటల పాటు రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రావడం లేదన్నారు. పొరుగుసేవల ఉద్యోగులకు రెండు, మూడు నెలలకోసారి జీతాలు వస్తున్నాయన్నారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు కలిపి రూ. 20వేల కోట్లు ఉన్నాయన్నారు. వీటిని ఎప్పుడు చెల్లిస్తుందో ప్రభుత్వం స్పష్టం చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఒకటో తేదీన జీతం, మెరుగైన పిఆర్‌సి సకాలంలో డిఎలు ఇస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. పిఆర్‌సి అమలు చేసే వరకు మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డి ఏడి సామ్యూల్ పాల్‌ను యుటిఎఫ్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, కోశాధికారి యెహోషువ, జిల్లా కార్యదర్శి తిమ్మన్న, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, కర్నూల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, సోమన్న లోతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్‌టియు వజ్రోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌టియు వజ్రోత్సవాల గోడపత్రికను సోమవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లాడుతూ ఈనెల 12, 13 తేదీల్లో కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 12న భారీ ర్యాలీ, బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్ధన్ పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

జిల్లా వ్యాప్తంగా

నూతన సంవత్సర వేడుకలు

- ప్రజాశక్తి ఆధ్వర్యంలో ప్రముఖులకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్

- 2024 క్యాలెండర్ , డైరి ఆవిష్కరణ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ప్రజాశక్తి ఆధ్వర్యంలో సోమవారం 2024 నూతన సంవత్సర సందర్భంగా పలువురు ప్రముఖులను శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. పలువురు అధికారులను, ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్యే బిటి.నాయుడు, కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ రామయ్యను,కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్‌తేజ, మాజీ ఎమ్మెల్యేలు ఎంఎ.గఫూర్, గౌరుచరితరెడ్డి దంపతులను, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమని,వైసిపి 46వ వార్డు కార్పొరేటర్ ఎన్.శ్రీనివాసన్ రావు, బిల్డర్ ఎన్.రాఘవేంద్ర, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ, బిల్డర్ బికె.సింగ్, బిఆర్‌సి అధినేత బి.రామచంద్రయ్య తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 2024 క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ, డెస్క్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, ఎడివిటి ఇన్చార్జి రాజు, కర్నూలు డివిజనల్ కోఆర్డినేటర్ ఎల్లా గువేరా, ఎగ్జిక్యూటివ్ నవీన్, విలేకరులు యూసుఫ్ ఖాన్, మునిస్వామి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు

2024 నూతన సంవత్సర వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌ను పలువురు అధికారులు ప్రజాసంఘాల నేతలు కలిసి అభినందనలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మోరియా క్యాంపు కార్యాలయంలో కూడా ఈ వేడుకలు నిర్వహించారు. పలువురు జిల్లా శాఖ అధికారుల కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను సందర్భంగా పూలమొక్కలను అందజేసి ఉద్యోగులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. వీటితోపాటు పలు ప్రజాసంఘాల కార్యాలయంలో కూడా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఈ ఏడాది అభివృద్ధి పథంలో నడిచేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



కలెక్టర్ డాక్టర్ సృజనకు శుభాకాంక్షలు తెలుపుతున్న పీడీ అమర్‌నాథ్‌రెడ్డి, అధికారులు



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శమంతకమణి



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గఫూర్



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య



ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు శంకర్ శర్మ



నూతన సంవత్సర వేడుకల్లో అభిమానుల మధ్య టిజి భరత్

కర్నూలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

నూతన సంవత్సర వేడుకల్లో టిజి భరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : నూతన సంవత్సరంలో కర్నూలు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి జి భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కర్నూలులోని అన్ని వార్డుల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి టి జి భరత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, నేతలు టి జి భరత్‌ను కలిశారు. వివిధ కుల సంఘాలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఆయన్ను కలిశారు. ఈ సం దర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను టి.జి భరత్ అందరికీ అంద జేశారు. 49వ వార్డులోని ప్రకాశ్ నగర్, ఎన్.ఆర్ పేట ప్రాంతాలకు చెందిన యువకులు టిడిపి నేత విక్రమ్ సింగ్ ఆద్వర్యంలో టిడిపిలో చేరారు. టి జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సాయి కుమార్, వినోద్, అబ్దుల్లా, యుగెందర్, మోహన్, రసూల్, సాదిక్, అరున్ ఉన్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాల్లో డిసిసి అధ్యక్షుడు బాబురావు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

డిసిసి అధ్యక్షుడు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు బాబురావు కోరారు. సోమవారం స్థానిక డిసిసి కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు బాబురావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో వైసిపి టిడిపి బిజెపి జనసేన పార్టీల పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించే అవకాశం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దామోదరం రాధాకృష్ణ బతుకన్న, శేఖర్, లాజరస్, జాన్‌విల్సన్ పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వమే కవిత్వం : జి.పుల్లయ్య

దుఃఖనది-బి.ఫయినోమ్ పుస్తకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

కవిత్వం సామాజిక చైతన్యం దిశగా సాగాలని, ప్రశ్నించే తత్వమే కవిత్వమని రవీంద్ర సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అన్నారు. నగరంలో టిజివి కళాక్షేత్రంలో సోమవారం రాత్రి మహా ప్రస్థానం-మరో ప్రస్థానం సంస్థ ఆధ్వర్యం లో కవి చౌశా రాసిన దుఃఖనది అలాగే బి.ఫయినోమ్ కవిత్వ పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహిం చారు. బి.ఫయినోమ్ పుస్తకాన్ని పత్తిఓబులయ్య, దుఃఖనది పుస్తకాన్ని పుల్లయ్యలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణిపూర్ ఘటన ప్రపంచాన్ని కుదిపేసిందని, దీన్ని కవి తన బాధను జోడించి కన్నీళ్ళు కార్చి కవిత్వం రాశాడన్నారు. దుఃఖనది స్త్రీ బాధలను, యాతనలను, ఆవేదనలను, కన్నీళ్ళను రాశాడన్నారు. ప్రముఖకవి జి.వెంకటకృష్ణ సభాధ్యక్షులుగా వ్యవ హరించారు. విరసం నాయకులు పాణి మాట్లాడూతా మనల్నందరినీ కవిత్వం ఇక్కడికి చేర్చించిందని కవి చౌశా ప్రగతిశీల కవిగా మార్క్సిస్ట్ దృష్టి కోణం గల కవిగా తన రచనల్లో కనబడుతుందన్నారు. ప్రజా ఉద్యమాలను కవిత్వంగా రాస్తున్నారని, వస్తు ప్రధానంగా రాస్తున్నారనిరన్నారు. వస్తువు ఎన్ని రకాలైనా ఉండొచ్చని, నిర్మాణ వ్యూహం ఉండాలన్నారు. విమర్శకులు డాక్టర్ నాగేశ్వరాచారి మాట్లాడుతూ ఉద్యమాలు ఉంటేనే కవిత్వానికి లయ ఉంటుందని ప్రజా ఉద్యమాలనే కవి ఈ సంపుటాల్లో కవిత్వీకరించారన్నారు. డాక్టర్ మల్లెపోగు వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ కవికి ప్రపంచమంతా కవితా వస్తువేనని అలా ఈ కవిత్వం సాగుతుందన్నారు. సమాజ గర్భంలోంచి కవి పుట్టాలని అలా పుడితే కవిత్వమే మనిషితో రాయిస్తుందని అన్నారు. పత్తిఓబులయ్య మాట్లాడుతూ ఆకలి దాహం మీద శ్రమ దోపిడి మీద కవిత్వం రాయాలని కవి ఇప్పటికీ ఈ పని చేస్తున్నా డన్నారు. సభలో గాయకులు మహమ్మద్ మియా, ఎంపి బసవరాజులు అభ్యుదయ గేయాలు పాడారు. కవులు ఇనాయతుల్లా, విజయులు, డాక్టర్ హరికిషన్, జెఎస్‌శేషయ్య, మారుతీపౌరోహితం, జివి.సారథి,ఎవిరెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, పార్వతయ్యలు పాల్గొన్నారు. సభను ఆవుల చక్రపాణి యాదవ్ సమన్వయం చేశారు. సభలో యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా కవులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.



దుఃఖనది-బి.ఫయినోమ్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

16వ రోజుకు చేరిన క్లాప్ డ్రైవర్ల సమ్మె

స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద మున్సిపల్ క్లాప్ డ్రైవర్ల సమ్మె 16వ రోజూ కొనసాగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర నాయకులు కుమార్ అధ్యక్షత వహించారు. 16వ రోజు క్లాప్ డ్రైవర్ల సమ్మెను సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు , ఓల్డ్ సిటీ సిఐటియు అధ్యక్షులు డి. అబ్దుల్ దేశాయ్, ఓల్డ్ సిటీ సిఐటియు ఆటో యూనియన్ నగర అధ్యక్షులు రవి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లుసమ్మె 16రోజుకు చేరినా ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు కళ్ళు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఇకనైనా కళ్ళు తెరిచి మున్సిపల్ క్లాప్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత12నెలలుగా రెడ్డిఏజెన్సీజీతాలు ఇవ్వకుండా పని చేయించుకుంటూ చెత్త పన్ను ద్వారావసూలైన డబ్బులు రెడ్డి ఏజెన్సీ ఖాతాలో వేయించుకొని జీతాలు ఇవ్వకుండా క్లాప్ డ్రైవర్ కార్మికుల కడుపుమాడుస్తూ మానవత్వంలేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే కళ్ళు లేని కబోధుల వలె మున్సిపల్ కమిషనర్ ,మేయర్, ఎమ్మెల్యేలు,ఎంపీలు, కార్పొరేటర్లు, రెడ్డిఏజెన్సీకి తొత్తులు గా మారారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి క్లాప్ డ్రైవర్ల కడుపు కొడుతున్నారన్నారు. కర్నూలు నగరంలో క్లాప్ డ్రైవర్లు సమ్మె చేయడం కారణంగా అన్ని కాలనీలు చెత్తమయంగా మారిరోగాలకు నిలయాలుగా మారుతున్నాయన్నారు. 12 నెలలుగాపెండింగులో ఉన్న జీతాలను ఇచ్చి, అగ్రిమెంటు ప్రకారంకనీస వేతనం రూ.18500,ఇఎస్ఐ, పిఎఫ్, గుర్తింపు కార్డులు, వీక్లీ ఆఫ్ లు అమలుచేయాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు క్లాప్‌డ్రైవర్ల పక్షాన పోరాడుతామని అన్నారు. క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, షఫీ, రఘు శేఖర్, బాబ్జి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు నరసింహులు



కలెక్టర్ డాక్టర్ సృజనకు పుష్పగుచ్చం అందజేస్తున్న జి.రామకృష్ణ, తదితరులు

అధికారులకు ఎపి రైతు సంఘం శుభాకాంక్షలు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన జెసి నారపరెడ్డి మౌర్య , డిఆర్ఒ మధుసూదన్ ,ఆర్డిఓ హరిప్రసాద్, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ వరలక్ష్మి,ఎడిఎ శాలు రెడ్డి, కర్నూలు కల్లూరు , తహశీల్దార్లు రమేష్ బాబు శివ రాముడు, కెడిసిసి సిఇఒ రామాంజనేయులు, దేవనకొండ ఎమ్మార్వో వెంకటేష్ నాయక్ ,ఓర్వకల్లు తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి లను కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, జిల్లా నాయకులు గొందిపర్ల మాజీ సర్పంచి ఆంజనేయులు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. నాగన్న, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ ,నాయకులు శ్రీనివాసులు రెడ్డి ,శేఖర్ బషీర్ , దస్తగిరి లు పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున డాక్టర్ లక్ష్మినారాయణ



డివైఎఫ్‌ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డివైఎఫ్ఐ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను చిన్నపిల్లల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వినోద్‌లు సోమ వారం ఆవిష్కరించారు. కర్నూలు బుధవార పేటలో డాక్టర్ లక్ష్మీనారాయణ క్లినిక్, గాయత్రీ ఎస్టేట్‌లోని మైత్రి హాస్పిటల్‌లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రచురించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ అందరికీ విద్య, ఉపాధి కోసం పోరాడుతూనే నేడు యువత చెడు మార్గాల వైపు ముఖ్యంగా డ్రగ్స్, ఇతర వ్యసనాల వైపు వెళ్ళకుండా చైతన్యం చేస్తుందన్నారు. ప్రతి మనిషికి క్యాలెండర్ నిజ జీవితంలో చాలా ముఖ్యమైనదని, అలాంటి క్యాలెండర్ డివైఎఫ్ఐ వేసి ప్రచురించడంఅభినందనీయమన్నారు. డివైఎఫ్ఐ యువతలో సాంస్కృతిక, సామా జిక, శాస్త్రీయ విజ్ఞా నాన్ని కల్పించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రాఘవేంద్ర, నగేష్ ఉపాధ్యక్షులు అబ్దుల్లా, శిరీష జిల్లా సహాయ కా ర్యదర్శి హుస్సేన్ బాషా, నగరనాయకులు రమేష్, సూర్య ఇమ్రాన్, వీరేష్ పాల్గొన్నారు.

తిక్కారెడ్డితో కలిసి కార్యకర్తల సంబరాలు

ప్రజాశక్తి - మంత్రాలయం


తిక్కారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఎమ్మిగనూరులో తిక్కారెడ్డిని కలిసి పూలమాలలు వేసి కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తిక్కారెడ్డికి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డికి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు ఎల్లారెడ్డి, చావిడి వెంకటేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, కోసిగి మండలం అధ్యక్షులు జ్ఞానేష్, సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులతో సబ్ కలెక్టర్ నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మండగిరి గ్రామంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థుల సమక్షంలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని వాటి కోసం సాధన చేయాలని తెలిపారు. కళాశాలలో ఉన్న గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వసతి గృహంలో ఉన్న గదుల్లోని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్స్, టాయిలెట్స్, వంటగది, పరిసర ప్రాంతాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో సమస్యలు వస్తే నేరుగా తన దగ్గరికి వచ్చి వివరించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సబ్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి అధికారులు తీసుకొచ్చిన కేక్‌లు, పండ్లు, ఫలహారాలన్నింటినీ విద్యార్థులకు అందజేశారు. వసతి గృహ అధికారి అనిమిరెడ్డి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

ప్రజాశక్తి - ఆస్పరి


కేక్ కట్ చేసున్న సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్

ఆస్పరిలో నూతన సంవత్సర వేడకలు అంబరాన్నంటాయి. సోమవారం మండలంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, యువత నూతన సంవత్సరం సందర్భంగా మిఠాయిలు, చాక్లెట్లు, కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో సిఇఒ అశోక్ ఆధ్వర్యంలో ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సొసైటీ డైరెక్టర్ రంగన్న, నరసప్పకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. సచివాలయంలో సర్పంచి మూలింటి రాధమ్మ, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. జడ్‌పిటిసి దొరబాబు స్వగృహంలో వైసిపి నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. ఎన్నికల సమయం దగ్గర పడడంతో రాజకీయ నాయకులు ఇళ్లు, పలు పార్టీల కార్యాలయాల్లో నేతలు, కార్యకర్తలతో కలిసి సందడి నెలకొంది. కొత్త సంవత్సరం కావడంతో పూలు, పండ్లు, ప్రత్యేకంగా బర్త్ డే కేకులకు డిమాండ్ పెరిగింది. వైసిపి నాయకులు సోమన్న, నాయుడు, నరసింహులు, సుధాకర్, నారాయణ, లక్ష్మన్న పాల్గొన్నారు.

'సన్మార్గంలో నడవాలి'

ప్రజాశక్తి - పెద్దకడబూరు


ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులు

ప్రజలు సన్మార్గంలో నడవాలని సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్‌సిఎం ఫాదర్ సంజీవ్ తెలిపారు. సోమవారం నూతన సంవత్సర సందర్భంగా పెద్దకడబూరులోని సిఎస్ఐ, ఆర్‌సిఎం చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు గతంలో చేసిన చెడుమార్గాలను వదిలేసి సన్మార్గంలో నడవాలని సూచించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపిపి శ్రీవిద్య, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, టిడిపి నాయకులు ఏసేపు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఉసురు తగలక తప్పదు

- సోది చెబుతూ ఆలూరులో నిరసన

ప్రజాశక్తి-ఆలూరు


ఆలూరులో సోదమ్మ వేషధారణలో అంగన్వాడీల నిరసన


ఆదోనిలో రోడ్డుపై కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు

తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే రాష్ట్ర ప్రభుత్వానికి తమ ఉసురు తగలక తప్పదని అంగన్వాడీలు పేర్కొన్నారు. 'కంచి కామాక్షమ్మ పలుకు, మధుర మీనాక్షమ్మ పలుకు, విజయవాడ కనకదుర్గమ్మ పలుకు' అంటూ సోదమ్మ వేషధారణలో అంగన్వాడీలు నిరసన చేపట్టారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సోదమ్మ వేషధారణలో 21వ రోజు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయశ్రీ, బాలరంగమ్మ, పుష్పవతి, పరిమళమ్మ మాట్లాడారు. కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె చేపట్టినట్లు తెలిపారు. దాడులు, అరెస్టులు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రభుత్వానికే చేటన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు, ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీలో చేర్చాలని, వర్కర్లకు, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని తెలిపారు. అంగన్వాడీలకు సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, నాగరాజు, మైనా, గోవర్ధన్ మద్దతు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఆదోని**లో అంగన్వాడీల సమ్మె 21వ రోజుకు చేరుకుంది. సిఐటియు నాయకులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, కృష్ణమూర్తి, ఎఐటియుసి నాయకులు వీరేష్, సుదర్శన్, విజయ్ మద్దతు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డులో సుమారు గంటపాటు కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. ఈ ఆందోళనకు అంగన్వాడీ నాయకులు రేణుక, జానకి అధ్యక్షత వహించారు. ఎపిటిఎఫ్ తరపున రఘురామయ్య, నాగరాజు, పిడిఎస్ఒ జిల్లా నాయకులు తిరుమలేష్ సమ్మెకు మద్దతు పలికారు. ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్, అంగన్వాడీలు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ పాల్గొన్నారు. **కౌతాళం**లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కౌతాళంలో 21వ రోజు సమ్మె శిబిరం నుంచి వైఎస్ఆర్ సర్కిల్‌కు వెళ్లి నిరసన చేపట్టారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, అంగన్వాడీ యూనియన్ ఉపాధ్యక్షులు విజయలక్ష్మి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ రూపాల్లో సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మొరపెట్టుకున్నారు. సరైన జీతాలు లేక అంగన్వాడీలు రోడ్డున పడుతున్నారని తెలిపారు. **ఎమ్మిగనూరు**లో ఎపి అంగన్వాడీ యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 21వ రోజుకు చేరాయి. దీక్షలకు కళాకారుల బృందం నాయకులు కేశవులు మద్దతు తెలిపి రాస్తారోకోలో గేయాలు ఆలపించారు. అలాగే కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, మండల, పట్టణ కార్యదర్శులు రాజు, ఆంథోని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, పట్టణ నాయకులు అజిత్ కుమార్, విజయేంద్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విజయేంద్ర మద్దతు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి గోవర్ధనమ్మ, అర్బన్, మండల కార్యదర్శులు శైలజ, నీరజ, కృష్ణవేణి, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా కార్యదర్శులు బి.రాముడు, తిమ్మ గురుడు, రాజు మాట్లాడారు. అంగన్వాడీలు పద్మ, తులసి, ధనలక్ష్మి, రామలింగమ్మ, యుఎం.నాగలక్ష్మి పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో అంగన్వాడీల రాస్తారోకో



కౌతాళంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతి పత్రం అందజేస్తులు అంగన్వాడీలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


ఆదోని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, పోలీసులు

నూతన సంవత్సర వేడుకలు పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి ఇంటికి ఆదోని చుట్టుపక్కల గ్రామ ప్రజలతో పాటు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ శివ నారాయణస్వామి, తాలూకా సిఐలు నిరంజన్ రెడ్డి, పార్థసారథి, సూర్య నాయక్, నరసింహారాజు, ఎస్ఐలు విజయలక్ష్మి, శ్రీనివాసులు, చిన్నపీరయ్య, ఎర్రిస్వామి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఆర్ఐ పెద్దయ్య, విఆర్ఒలు చిన్న ఈరన్న, వామన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. **దేవనకొండ** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో సహకార సొసైటీ అధ్యక్షులు కుమారుడు, వైసిపి మండల నాయకులు దివాకర్ నాయుడు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన వైసిపి శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు బొజ్జమ్మ, జిల్లేడు బుడకల గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఎంపిపి భర్త లుముంబ తెర్నేకల్ గ్రామంలో, జడ్‌పిటిసి కిట్టు దేవనకొండలో వేడుకలు జరుపుకున్నారు. వివిధ గ్రామాల అభిమానులు, వైసిపి శ్రేణులు పూలమాలలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ నేలతలమరి గ్రామంలో వేడుకలు జరుపుకున్నారు.

సిఐటియు కార్యాలయంలో...

సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో హమాలి సంఘం నాయకులు, కార్మికులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. **హోళగుంద** మండలంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువత, విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. ప్రతి కుటుంబంలో నూతన సంవత్సరం సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. **పెద్దకడబూరు** మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డికి వారివారి పార్టీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.


పెద్దకడబూరులో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు


దేవనకొండలో దివాకర్ నాయుడుకు పూలమాల వేస్తున్న కప్పట్రాళ్ల వాసులు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

అందరూ సుఖ సంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీరాఘవేంద్ర స్వామి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుధేంద్రతీర్థులు శేష వస్త్రం అందజేశారు. విఐపి అతిథి గృహంలో ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే, ఆయన సతీమణి, కాచాపురం సర్పంచి వై.జయమ్మ, కుమార్తె ప్రియాంక, శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, సర్పంచి భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున ఎమ్మెల్యేకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు.

'ముఖ్యమంత్రి జగన్‌కు జ్ఞానోదయం కలిగించండి'


వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఎమ్మిగనూరు : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జ్ఞానోదయం కలిగించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, లక్ష్మన్న, మల్లికార్జున, సిఐటియు, ఐఎఫ్‌టియు తాలూకా నాయకులు రాముడు, రాజు కోరారు. సోమవారం 6వ రోజు సమ్మెలో భాగంగా కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సమ్మెకు ఆటో యూనియన్ కార్మికులు రాజు, అబ్దుల్లా, రమేష్ మద్దతు తెలిపారు.

'టిడిపి పూర్వవైభవానికి కృషి'

ఆదోని : టిడిపి పూర్వవైభవం కోసం ప్రతిఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కౌన్సిలర్ పార్వతి, వార్డు ఇన్‌ఛార్జీ వెంకటేష్ కోరారు. సోమవారం ఆదోనిలోని వాల్మీకి నగర్ 1వ వార్డులో నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి బుద్ధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఆదోనిలో టిడిపి జెండా ఎగిరి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి శ్రమించాలన్నారు. బిటి.సీను పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న పార్వతి వెంకటేష్

ఆదోనిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో నూతన సంవత్సర వేడుకలకు సోమవారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా పేలుస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా డీఎస్పీ శివ నారాయణస్వామి ఆధ్వర్యంలో సిఐలు ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు. అర్ధరాత్రి వరకు బార్లు, వైన్ షాపులు తెరిచి ఉన్నాయి.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో : సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **డీఎస్పీ కార్యాలయంలో :** డీఎస్పీ శివ నారాయణ స్వామిని పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు సిఐ శ్రీనివాస్ నాయక్, పార్థసారథి ఆధ్వర్యంలో పోలీసులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో : మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథ్ రెడ్డిని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు బాలాజీ, రాజేశ్వర్ రెడ్డి, ఫయాజ్, వార్డు ఇన్‌ఛార్జీలు నాగరాజు, ఆనంద్, ఇబ్రహీం, గోవిందరాజులు, రామకృష్ణ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గుడిసె ఆది కృష్ణమ్మ కార్యాలయంలో : టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అంతకుముందు గుడిసె ఆది కృష్ణమ్మకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. టిడిపి మైనార్టీ నాయకులు ఉమ్మి సలీం, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుడిసె శ్రీరాములు, తెలుగు యువత నాయకులు గుడిసె రామకృష్ణ, నాయకులు విఎం.గోపాల్, మురళీ, చంద్ర ఉన్నారు.

మారుతి నాయుడు కార్యాలయంలో : పట్టణ శివారులోని బైపాస్‌లో ఉన్న టిడిపి యువ నాయకులు మారుతి నాయుడు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పూలమాల, శాలువాతో మారుతి నాయుడును టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అలాగే ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకులు వాల్మీకి వెంకటేష్, లక్ష్మీనారాయణ, బసాపురం వెంకటేష్, గోనబావి గోపాల్ ఉన్నారు.

సూరం భాస్కర్ రెడ్డి కార్యాలయంలో : టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి కార్యాలయంలో టిడిపి నాయకులు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్, కౌన్సిలర్ రామచంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. టిడిపి మైనార్టీ నాయకులు ఉమ్మి సలీం హాజరయ్యారు. అలాగే పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌ఛార్జీ మల్లప్ప ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి చేరుకొని పూలమాల, శాలువాతో మల్లప్పను సన్మానించారు. భారీ కేక్‌ను కట్ చేశారు.


గుడిసె ఆది కృష్ణమ్మను సన్మానిస్తున్న నాయకులు


కేక్ కట్ చేస్తున్న భాస్కర్ రెడ్డి


మారుతి నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా చల్లా వరుణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చల్లా వరుణ్ యువసేవ ఆధ్వర్యంలో శ్రీచల్లా వరుణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పవన్ కల్యాణ్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మిగనూరు జనసేన పార్టీ నాయకులు శ్రీచల్లా వరుణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు, జనసైనికులు, అభిమానులు పాల్గొని వరుణ్‌కు శుభాకాంక్షలు, నూతన సంవత్సరాలు శుభాకాంకలు తెలిపారు.


వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఆలూరులో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులో రాజకీయ నాయకులు, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నాయకుల్లో ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ అనారోగ్య కారణంతో వేడుకలకు దూరంగా ఉన్నారు. మాజీ ఇన్‌ఛార్జీలు వీరభద్రగౌడ్ ఉమా ఫంక్షన్ హాలులో, వైకుంఠం శివప్రసాద్ తన స్వగృహంలో, వైకుంఠం మల్లికార్జున చౌదరి స్వగృహంలో నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని భోజనాలు ఏర్పాటు చేశారు. బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్ తన స్వగృహంలో అభిమానులు, కులబాంధవులు, శ్రేయోభిలాషులతో వేడుకలు జరుపుకున్నారు. జనసేన తాలూకా నాయకులు, కార్యకర్తలు టిడిపి నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం నాయకులు జర్నలిస్టులను, టిడిపి నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జయరామ్, సోదరులు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరి కుటుంబ తిరుపతి దేవస్థానానికి వెళ్లినట్లు సమాచారం.


నాయకుని సన్మానిస్తున్న కార్యకర్తలు

చిప్పగిరిలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - చిప్పగిరి

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండల ప్రజలకు, మహిళలకు, యువతకు ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, జడ్‌పిటిసి విరుపాక్షి వేర్వేరుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్‌పిటిసి విరుపాక్షి పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, పలకలు బహుమతిగా అందించారు. ప్రజా ప్రతినిధులకు ఎంపిడిఒ సివి.కొండయ్య ఆధ్వర్యంలో అధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఇఒఆర్‌డి బాలన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, సుధీర్, నరసింహులు పాల్గొన్నారు.


ఎంపిపి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


పిల్లలకు బహుమతులు అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

కార్యకర్తలతో కిక్కిరిసిన బీవీ స్వగృహం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి స్వగృహంతో కార్యకర్తలతో కిక్కిరిసింది. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీవీ.జయనాగేశ్వర రెడ్డి నూతన సంవత్సర వేడుకలను వేలాదిమంది మధ్య ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు.


బీవీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సాంస్కృతిక ప్రదర్శనలతో ..

అంగన్‌వాడీల నిరసన


బేతంచెర్ల లో మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు

అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా సోమవారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిఎం జగన్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా పలు రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు.

ప్రజాశక్తి - విలేకరులు

బేతంచర్ల : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తూ, నిరంకుశంగా వ్యవహరిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి షేభారాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బేతంచర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు సిఐటియు జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ కె నాగలక్ష్మి, ఎస్ గుల్జార్ బి ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో ప్రకారం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇచ్చి గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి పెన్షన్ సౌకర్యం కల్పించాలని 21 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా బెదిరింపులకు పాల్పడుతూ, అంగన్వాడీల పట్ల నియంతగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. సమస్యలు పరిష్కరించ కపోతే ఎన్ని నెలలైనా సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగ న్వాడీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సెక్టార్ నాయకురాలు మదార్ బి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఫకీర్ సాబ్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని గత 20 రోజుల నుండి అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందిం చకపోవడం విచారకరమని అన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శైలజ, లక్ష్మీ, హైమావతి, ఉమా బేబీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లాలో** తహశీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్‌వాడీ వర్కర్స్, సిఐటియు ఆధ్వర్యంలో ఆటపాటలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం వెంకటరమణమ్మ, ప్రసన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, సిఐటియు నాయకురాలు పద్మావతి మాట్లాడారు. **రుద్రవరం :** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మె కొనసా గించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల నూతన సంవత్సర వేడుకల్లో కేకులు, డిన్నర్లతో జరుపుకుంటుంటే జగన్ పుణ్యమా అంటూ రోడ్లపై కూర్చొని ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడిందనిఅంగన్వాడీలు వాపోయారు. పలు సంస్కృతిక కార్యక్రమాలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మనోజ, పద్మ ,రాజ్యలక్ష్మి మాట్లాడారు. ఈనెల మూడవ తేదీ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి డిమాండ్ సాధించే వరకు పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయా ఆవరణంలో అంగన్వాడీ వర్కర్లు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి సుబ్బయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణిలు మాట్లాడుతూ 21 రోజుల నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. యూనియన్ సభ్యులు రమాదేవి, వరలక్ష్మి, మల్లేశ్వరి, మహేశ్వరి, శశికళ, ప్రసన్న ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. **నిరుద్యోగ సంఘం మద్దతు :** అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు నిరుద్యోగ ఏపీ జేఏసీ అధ్యక్షులు దేవరాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యవర్గ సభ్యులు శేషు, రహీంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల తో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. **పాముల పాడు:** మండలంలోని అంగన్వాడీలు కబడ్డీ ఆడుతూ, ఆటపాటలతో నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాలు శివలక్ష్మి, నాగమద్దమ్మ, నాగమణి, రమణమ్మ బాయ్, శ్రీలత అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా రైతు సంఘం నాయకులు సోమన్న, వెంకటేశ్వరరావు బ్రహ్మయ్య, రంగస్వామి పాల్గొన్నారు. **మిగతా 6వ పేజీలో...**

ఉత్సాహంగా
నూతన సంవత్సర వేడుకలు

- నాయకులను, అధికారులను కలిసి శుభాంక్షలు తెలిపిన నేతలు


కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న జెసి


ఆర్థికశాఖామంత్రి బుగ్గనకు పుష్పగుచ్చం అందజేస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో ఉదయం 8 గంటల నుండి పలువురు ప్రము ఖులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ, జిల్లా జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యేను, ఎంపీని, పలువురు అధికారులు , ఉద్యోగులు ప్రజలు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ బంగ్లాలో, జిల్లా జాయింట్ కలెక్టర్ బంగ్లాలోను ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా అధికారులు కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్‌కు, జేసి టి. రాహుల్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఎస్పీ కార్యాల యంలో పలువురు ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. **నాయకుల ఇంటి వద్ద సందడి :** ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా అభిమానుల కోలాహలంతో సందడి ఏర్పడింది. అలాగే తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలోనూ అభిమానులతోను, పార్టీ శ్రేణులతో నూతన సంవత్సర వేడుకల సందడి కనపడింది. సాయంత్రం తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి కార్యాలయంలోని అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు వచ్చి మాండ్ల శివానందరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నివాసం వద్ద అభిమానులతో కిక్కిరిసిపోయింది. జై భూమా అంటూ నినాదాలు చేస్తూ అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. **సిపిఎం కార్యాలయంలో** నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సంభారాల్లో అపార్టీ జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, పట్టణ కార్య దర్శి పుల్ల నరసింహులు కేక్ కట్ చేశారు. పార్టీ సెక్రెటరీకి కార్యకర్తలు, నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. **మిగతా 6వ పేజీలో...**



కేక్ కట్ చేస్తున్న టి.రమేష్‌కుమార్

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం

- కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్డ్ , సెమి స్కిల్డ్ వేత నాలు అర్హులైన కార్మికులకు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ముఖ్యమంత్రి హామీలను అమలు చేయకుండా మాటలు చెబుతూ, ప్రగ ల్బాలు పలుకుతూ కార్మికులందరి సమస్యలను పట్టించుకోవడంలేదని నూతన సంవత్సరం లోనైనా సమ్మెను విరమించేలా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రామకృష్ణ, కరిముల్లాలు కేక్ కట్ చేశారు. యూనియన్ కార్యదర్శి భాస్క రాచారి, నాయకులు రామకృష్ణ, ఆదాము, రామాంజనే యులు, నాగేశ్వర రావు, **మిగతా 6వ పేజీలో...**


నంద్యాల కలెక్టరేట్ : కేక్ కట్ చేస్తున్న కార్మికులు, నేతలు

అర్ధ నగ్న ప్రదర్శనతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్


అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధ నగ్నంగా నిరసన తెలి పారు. నూతన సంవత్సర వేడుకలను ప్రభుత్వం అసమర్థత వల్ల రోడ్ల పైన ఉండి కుటుంబాలకు దూరంగా జరుపుకోవాల్సి వస్తుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యా లయం వద్ద చేపట్టిన దీక్షలు 13వ రోజుకు చేరాయి. దీక్షలో, ఉద్యోగులు అర్ధ నగ్న ప్రదర్శనతో, కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో, సంతో షంగా జరుపుకోవలసిన వేడుకలను, ప్రభుత్వం మొండి వైఖరి వల్ల, ధర్నా చౌక్‌లో నిరసనల, నడుమ జరుపుకోవలసి వచ్చిందని, ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడి, ఉద్యోగులతో చర్చలు జరిపి, పాదయాత్ర సందర్భంగా ఈ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షులు హిదాయతుల్లా, ఉపాధ్యక్షులు నీరజ, ట్రెజరర్ కాంతారావు, కార్యదర్శి రమాదేవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత సుబ్బయ్య : సిపిఎం

ప్రజాశక్తి -ఆత్మకూర్


చిన్న సుబ్బయ్య సభలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఉద్యమాల వేగి చుక్క, ఉమ్మడి నందికొట్కూరు, ఆత్మకూరు తాలూకాలో సిపిఎం నిర్మాణానికి బీజాలు వేసిన వ్యక్తి చిన్న సుబ్బయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, వై నాగేంద్రుడు, బి.రామేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి యేసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్‌లు కొనియాడారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్ నందు చిన్న సుబ్బయ్య 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత 1964లో సిపిఎంగా విడి పోయిన సందర్భంలోనూ, ఆ తర్వాత 1968లో చంద్ర పుల్లారెడ్డి వర్గం, తరిమళ నాగిరెడ్డి వర్గం అంటూ తుపాకీ కొట్టడం ద్వారా ఈ సమాజాన్ని మార్చగలమని నక్సల్ భరీగా విడిపోయిన సందర్భంలో చిన్న సుబ్బయ్య సిపిఎం వైపు నిలబడి ఆత్మకూరు, నందికొట్కూరు ఉమ్మడి తాలూకాలో ప్రజా సమస్యలపైన పోరాడాడని అన్నారు. ఆయన 103 సంవత్సరాలు జీవించి, చివరి శ్వాస వదిలే వరకు సిపిఎం అభివృద్ధి కొరకు కృషి చేస్తూ వచ్చారన్నారు. ఆయనతోపాటు ఆయన కుటుంబ సభ్యులను బంధువులందరికీ సిపిఎం రాజకీయాల వైపు నిలబెట్టిన వ్యక్తి అని అన్నారు. ఏ చిన్న సుబ్బయ్య జీవితం నేటి సిపిఎం నాయకులు, కార్యకర్తలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు ఎం. రజాక్, సంజీవ రాయుడు, టి.వెంకటేశ్వరరావు, ఏ సురేంద్ర, డి రామ్ నాయక్,షైక్ ఇస్మాయిల్, జి నాగేశ్వరావు, మీనాక్షమ్మ, ఎన్. స్వాములు, మా బాష, పి. సుధాకర్, వీరన్న, పలు ప్రజాసంఘాల నాయకులు బి ఎస్ వలి, మహమ్మద్, నూర్,రఫీ,మహమ్మద్,పుల్లయ్య,సుబ్బయ్య,గణపతి, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

శిల్పులకు ఘన సన్మానం


ప్రముఖ శిల్పి రవీంద్ర చారిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలో అమరశిల్పి జక్కనాచారి జయంతి వేడుకలను పురస్కరించుకొని శిల్పులను ఘనంగా సన్మానించారు. కాళికామాత దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శారద శిల్పకళా మందిరం నిర్వాహకులు, కాళికామాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారిని సన్మానించారు. అలాగే గౌరవ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రామకృష్ణమాచార్యలుని, శిల్పి యద్దనపూడి శ్రీనివాసులచారిని, శిల్పి సుబ్రహ్మణ్యం ఆచారిని, శిల్పి వీరభద్రాచారి లను సన్మానించారు. అనంతరం నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని ప్రముఖులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగన్‌కు వ్యతిరేక పవనాలు

- టిడిపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లో విశ్వాసం
- టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



సీఎం జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఆయన నంద్యాలకు వచ్చిన సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. రాష్ట్రంలో మైనింగ్ ఇసుక, లిక్కర్, మైనింగ్‌లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తుందని, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నాయకత్వంలో అత్యధికంగా సీట్లు గెలుస్తామని మాండ్ర జోస్యం చెప్పారు.

శ్రీగిరిపై పోటెత్తిన భక్తజనం


శ్రీశైలంలో రద్దీగా ఉన్న భక్తులు

ప్రజాశక్తి - శ్రీశైలం

నూతన ఆంగ్ల సంవత్సరంను పురష్కరించుకొని స్వామి అమ్మవారిని దర్శించుకొనేందుకు శ్రీశైల క్షేత్రంలో భక్తుల సంఖ్య పెరిగింది. శ్రీశైలం ప్రధా న వీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం, సోమవారం భక్తులు అత్యధిక సంఖ్యలో చలి తీవ్రత పెరిగినప్పటికీ చలిని లెక్కచేయకుండా తెల్లవారుజామున మూడు గంటల నుండి పాతాళ గంగలో స్నానాల గురించి స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారు. స్పర్శ దర్శనం ఆర్జిత సేవలు అభిషేకాలు నిలిపివేయడం వలన భక్తులు శీఘ్ర ,అతి శీఘ్ర, ఉచిత క్యూలైన్లలో వేచి ఉండి స్వామి అమ్మవారిని దర్శించుకుం టున్నారు. స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు మూడు, నాలుగు, గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులకు ఉచితంగా మంచినీరు అల్పాహారం బిస్కెట్లు అందజేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పరిపాలన భవనంలో పనిచేసే సిబ్బంది కూడా ప్రత్యేక డ్యూటీలు కేటాయించడం జరిగింది. లడ్డు ప్రసాదాల అధిక కౌంటర్లను ఏర్పాటు చేశారు. క్షేత్ర పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వాటి ద్వారా క్షేత్ర పరిధిలో ఎలాంటి ఆలోచనలు సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ద్వారా కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు నిరంతరం క్షేత్ర పరిధిలో పర్యవేక్షిస్తూ ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తెల్లవారుజామున మూడు గంటలకి ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళహారతి అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులను అలరించేందుకు దేవస్థానం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ దక్షిణ మాడవీధుల్లో సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు.


జోగులాంబదేవ స్థానంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు

జోగులాంబ సన్నిధిలో ఎమ్మెల్యే కాటసాని దంపతులు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు అల్లంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వైఎస్ జగన్మో హన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జోగులాంబ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మండలంలోని స్థానిక అల్లూరు మాండ్ర శివానందరెడ్డి స్వగ్రామంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రజాశక్తి క్యాలెండర్ 2024 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసేవి పత్రికలని అన్నారు. ప్రత్యేకంగా పలు ప్రాంతాల ప్రదేశాలను క్యాలెండర్ లో పొందపరిచి చూపించడం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి జయరాజు, పలుచాని మహేశ్వర్ రెడ్డి, లాయర్ జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్, కళాకార్, గని, వడ్డే శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, విలేఖరి కే. స్వామన్న,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. **మిడుతూరు :** ప్రజాశక్తి క్యాలెండర్‌ను మిడుతూరు మండల కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి ఇంటి ఆవరణలో వారి కార్యకర్తలతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి క్యాలెండర్ ఎంతో సుందరంగా ఉంటుందని క్యాలెండర్‌లో వచ్చే సీనరీస్ ఎంతో అందంగా ఉంటాయని అన్నారు. అనంతరం మిడుతూరు మండల జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి చేతుల మీద క్యాలెండర్లు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాతా రామచంద్రారెడ్డి, బుష గౌడు, మాజీ ఎంపిటిసి కొండ నారాయణ, లక్ష్మినారాయణ, పాణ్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న నాయకులు


క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాండ్ర శివానందరెడ్డి

జెసికి మహాత్మాగాంధీ చిత్రపటం బహుకరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు, ప్రముఖ చిత్రకారుడు విజయ్ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రాన్ని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి బహుకరించారు. అనంతరం జెసికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మిడుతూరుకు 61 నూతన పింఛన్లు మంజూరు

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలో నూతన పెన్షన్లు 61 మంజూరయ్యాయని ఎంపీడీవో జీఎం రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిడుతూరు మండలంలోని వికలాంగుల పెన్షన్లు 11, వృద్ధాప్య 28, వితంతు పెన్షన్లు 22 మంజూరయ్యాయని ఆయన తెలిపారు

నేడు కొత్త పింఛన్ల పంపిణీ

- హాజరుకానున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల



కొత్త పింఛన్లను పంపిణీని మంగళవారం నాడు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలోని శ్రీ సాయి నాథ ఆడిటోరియల్‌లో ఫంక్షన్ హాల్ నందు కొత్త మంజూరైన పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని వైసీపీ మండల నాయకులు, పింఛన్‌దారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న నంద్యాల డిఈఓ ఉపాధ్యాయ నాయకులు

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

యుటిఎఫ్ నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కే సుధాకర్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటీయఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, యుటి ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ పాయింట్ యూనియన్ ఎంపిక

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పాత బస్టాండ్ లోని చెన్నకేశవ ఆలయంలో సెల్ పాయింట్ యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సెల్ పాయింట్ యూనియన్ అధ్యక్షులుగా గౌస్, ఉపాధ్యక్షుడిగా బైసాని వెంకీ, కార్యదర్శిగా నాసిర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన సభ్యులు మాట్లాడుతూ సెల్ పాయింట్ అసోసియేషన్ సభ్యుల సమస్యలపై తమ వంతుగా పోరాట పోరాటం చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెల్ పాయింట్ యజమానులు పాల్గొన్నారు.



ఎంపికైన సభ్యులు

ప్లాస్టిక్ నిషేధంపై
లోపించిన పర్యవేక్షణ

- యదేచ్ఛగా వినియోగం- విచ్చలవిడిగా కవర్ల విక్రయాలు
- పట్టిపట్టనట్లు ప్రభుత్వ అధికారులు – ప్రత్యామ్నాయ సంచులు అంతంతే..



రహదారుల పక్కన విచ్చలవిడిగా పడి ఉన్న కవర్లు ప్లాస్టిక్ సంచులు

ప్రజాశక్తి - చాగలమర్రి



ప్లాస్టిక్ సంచులతో చెత్తకుండి

ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమల్లో ఉన్న మండలంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగంపై ప్రభు త్వం నిషేధం పేరుకే పరిమితమవుతోంది. మండలంలో ప్లాస్టిక్ నిషేధం అమలు పకడ్బందీగా జరగడం లేదు. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచుల తయారీ వినియోగంపై నిషేధం విధించారు. దీన్ని ఉల్లంఘించిన వారికి జరిమానా విధించే నిబంధనలు అమలులో ఉన్నాయి. కానీ పేరుకే నిబంధనలు తప్ప అవి ఎక్కడ అమలు కావ డం లేదు. కాసులు కురిపించే వ్యాపారం కావడంతో వీటి అమ్మకాలను వ్యాపారస్తులు వదలడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సంచులు విచ్చలవిడిగా లభిస్తున్నాయి. చాగలమర్రి పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం భారీగా పెరుగుతు ండడంతో వ్యాపారులు కూడా వీటి అమ్మకాలను భారీగా పెంచేశారు. ప్లాస్టిక్ సంచుల అమ్మకందారులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. కవర్లు తయారు చేసిన తర్వాత 50 మైక్రాన్ల కంటే తక్కువ బరువు ఉన్న కవర్లపై ఎక్కువ మైక్రాన్ల బరువు ఉన్నట్లు చెబుతున్నారు. పట్టణంలో ప్రతి చోట నిషేధిత ప్లాస్టిక్ కవర్లు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రధాన విక్రయ కేంద్రాలుగా మారాయి. హోల్ సేల్ విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. హోల్ సేల్ జరిపే బడా వ్యాపారుల దుకాణాలపై ప్రభుత్వ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. వ్యాపారులపై దాడులు నిర్వహించి నామమాత్రపు జరిమానాలు విధిస్తున్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి కరోనా సమయంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్లాస్టిక్ పేపర్లో వాటర్ బాటిల్స్, టీ కప్పులు, జ్యూస్ కప్పులు, గ్లాసులు ఇంకా 11 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులపై కేంద్రం నిషేధం విధించింది. అంటే డిస్పోసల్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు వంటి వాటిపై నిషేధం అమల్లో ఉంది. ప్లాస్టిక్ భూతం మానవాళికి ప్రమాద గంటికలు మోగి స్తూ ఉంది. చాగలమర్రి పట్టణంతోపాటు పల్లెల్లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోతూ ఉంది. అయినా వాటి నిర్మూలన అంతంతమాత్రంగానే సాగుతూ ఉంది. ప్లాస్టిక్ వినియోగం హానికరం అని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్ వినియోగం 2011 నిబంధనల ప్రకారం గారు వ్యాపార మార్కెట్ దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తూ ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలి అయితే ఈ నిబంధనలు ఎక్కడ గటిష్టంగా అమలు కావడం లేదు తద్వారా ప్లాస్టిక్ వినియోగం రోజుకు విపరీతంగా పెరుగుతూపోతుంది.

పేరుకుపోయిన ప్లాస్టిక్...... కాలుష్యకారకాలైన ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం కలగా మారుతోంది. మండలాలను ముంచెత్తుతున్న



మురికి కాలువలపై ప్లాస్టిక్ సంచులు , పవర్లను చూపుతున్న టిడిపి నాయకులు హనీఫ్

మొక్కుబడి ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. ప్రజలు ప్లాస్టిక్‌ను వినియోగించాక ఎక్కడికక్కడే పడేస్తుండడంతో. ఏ రహదారి పక్కన, మురికి కాలువలలో చూసిన ప్లాస్టిక్ గుట్టలుగా కనిపిస్తోంది. నియంత్రించాల్సిన అధికారులు చూపులు బేల చూపులు చూస్తున్నారు. అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి వదిలేస్తుండడంతో మార్పు కనిపించకపోగా సమస్య మరింత తీవ్ర రూపం దాలుస్తోంది. చాగలమర్రి పట్టణ పరిధిలో నిత్యవసర వస్తువులు కూరగాయలు తినుబండారాలు ఇతర వస్తువులను తీసుకెళ్లే ందుకు ప్లాస్టిక్ సంచులు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ప్రత్యామ్నాయ సంచులు అందు బాటులోకి తేవడం లేదు. ప్రజలకు ఆ దిశగా అధికారులు ఎవరూ అవగాహన కల్పించడం లేదు. చాగలమర్రి పట్టణంలో అత్యధిక మోతాదులో చెత్తాచెదారం పోగవుతోంది. అందులో అధిక శాతం ప్లాస్టిక్ కవర్లే చెత్త రూపంలో దర్శనమిస్తున్నాయి.

నామమాత్రంగా తనిఖీలు

మొన్నటి వరకు 40 మైక్రాన లోపు ప్లాస్టిక్ ను నిషేధించిన ప్రభుత్వం గత డిసెంబర్ నుంచి 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు, ఇతరత్న వస్తువులను మాత్రమే వినియోగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్‌ను 100 శాతం నిషేధించాలని ఆదేశించడంతో కొన్ని రోజులు ప్లాస్టిక్ వినియోగం పట్టణ వ్యాప్తంగా తగ్గింది. తర్వాత పరిస్థితి ఎప్పటిలాగే మారింది. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్లాస్టిక్ నిషేధాన్ని ఒక అంశంగా చేర్చి వాటిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్న పల్లెలు, పట్టణాలకు రేటింగ్ ఇస్తూ ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించడం లేదు.

అవగాహన తప్పనిసరి

ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతుండడంతో కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా, డివిజన్, మండల స్థాయి సంబంధిత అధికారులు ప్లాస్టిక్ నివారణపై వ్యాపార వర్గాలు, వినియోగదారులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతైనా అవసరం. ప్లాస్టిక్‌తో ఎదురయ్యే ముప్పు, భవిష్యత్తు తరాల వారికి కలిగే ఇబ్బందులు తెలియజే యడంతోనే మార్పు మొదలవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

వస్త్ర సంచులను ప్రోత్సహించాలి

- కొలిమి హుస్సేన్ వల్లి



బడ్డీ కొట్టు నుంచి పెద్దపెద్ద సూపర్ మార్కెట్‌లు, వస్త్ర దుకాణాలు, ఫలహారశాలలు, హోటళ్లు నిషేధం పాటించేలా చూడాలి. దీంతో ప్రజల్లోనూ ప్రత్యామ్నా యదిశగా ఆలోచన మొదలవుతుంది. వస్త్ర సంచులు తెచ్చుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

- కే నాగమణి, ఇన్చార్జి ఇఒ చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ.



ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాజ్ఞలు పకడ్బందీగా అమలు చేస్తాం. పట్టణంలో పలుచోట్ల అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తాం. అలాగే వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని ప్రజలకు తెలియజేస్తాం. ప్లాస్టిక్ అమ్మకపు దారులపై భారీ జనామాలు విధిస్తాం. చాగలమర్రి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితగ తీర్చిదిద్దుదాం. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి.

వైసిపి వీడి టిడిపిలో చేరిక



నందికొట్కూరు : మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు నియోజకవర్గంలోని నెహ్రూ నగర్ గ్రామంలోని టిడిపి నాయకులు బండి జయరాజు, కాశి రాజు, హేమ సుందర్ రాజు, లోకానంద రెడ్డి ఆధ్వర్యంలో వైసిపికి చెందిన ప్రముఖ నాయకులు ఫారూఖ్ భాషా, జల్లి శ్రీను, కళ్ళు నాగన్న, గొల్ల చిన్న లక్ష్మన్న, నరసింహారాజు, త్యాగరాజు, మద్దిలేటి, మధు, నందికొట్కూరు మండలంలోని అల్లూర్ మాండ్ర స్వగృ హంలో నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మాండ్ర కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన నచ్చక వారంతా తమ పార్టీలో చేరారని, రాబోవు స్థానిక ఎన్నికలలో టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో బలిజ వెంకటేశ్వర్లు, ఏ.మద్దిలేటి,, పెద్ద తిక్క స్వామి, చాకలి నాగన్న, వెంకట స్వామిగౌడు, సల్వా రాజు, పాలూరు కష్ణమూర్తి, వెంకటరాముడు, చిన్న నరసింహ, ఐటీడీపీ పాలమరి నాగరాజు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : మండలంలోని వడ్ల రామాపురం గ్రామం చెందిన 200 కుటుంబాలు సోమవారం నాడు వైఎస్ఆర్సిపి పార్టీని వదిలి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుడ్డా

తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైసీపీ పార్టీకి చెందిన వారికి టిడిపి కండువాలు కాపీ పార్టీలకు ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీకి భవిష్యత్తు లేదని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీకి అత్యధిక మెజార్టీతో నియోజక ప్రజలు గెలిపించడం అని ఆయన అన్నారు. గత కొద్ది రోజులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వైసిపి పార్టీలోకి చేరుతున్నడమే ఇందుకు నిదర్శనం అన్నారు గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున గ్రామంలో బుడ్డ రాజశేఖర్కి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం జరిగిన గ్రామసభలు అనంతరం జరిగిన గ్రామసభలు ఆయన మాట్లాడుతూ టిడిపి శ్రీశైలం నియోజకవర్గంలో అధికారంలోకి రావడం ఖాయమని బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు.

ఎన్నికల వాతావరణాన్ని తలపించిన ఆళ్లగడ్డ

అభిమానులు కార్యకర్తలతో కిటకిటలాడిన గంగుల, భూమా, ఇరిగెల, కిషోర్ రెడ్డి స్వగహాలు



గంగులను గజమాలతో సత్కరిస్తున్న చాగలమర్రి నాయకులు



ఇరిగెలకు కేక్ తినిపిస్తున్న నాయకులు



పూలమాలతో సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ప్రాంతంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను పరిష్కరించుకొని ప్రజలు తమ బంధువులకు, నాయకులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు తమపై అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వీధుల్లో తిరుగుతూ తమ స్నేహితులకు గ్రీటింగులు పంపిణీ చేసి చాక్లెట్లు ఇస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని రాజకీయ ప్రముఖుల నివాసాలు కార్యకర్తలు,నాయకులు, అభిమానులతో కిటకిటలాడాయి. కొంతమంది తమ తమ నాయకులకు గజ మాలలు వేసి తమ ఆనందాన్ని తీర్చుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల సలహా మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి నివాసం వద్ద అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. అలాగే మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలూకా యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ స్వగృహానికి నాయకులు, కార్యకర్తలు భూమా అభిమానులు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనసేన కార్యాలయం వద్ద తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, సోదరులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డి, ఇరిగెల రామచంద్రారెడ్డి తదితరులకు తాలూకా జనసేన నాయకులు, కార్యకర్తలు, ఇరిగెల అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి నివాసము నాయకులు, కార్యకర్తలు అభిమానులతో నూతన సంవత్సర వేడుకల సందడి కనబడింది. అలాగే ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డికి మండ లంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, మండల పరిషత్ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ తమ నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆపిల్ పండ్లు, స్వీట్లు, బొకేలు పూలమాలలతో వచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని సందడి చూస్తుంటే ఎన్నికల సందడిని తలపిస్తున్నట్లుగా ఉంది.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం



నందికొట్కూరు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

5వ పేజీ తరువాయి..

సిద్ధయ్య మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే. మహ మ్మద్ గౌస్ మాట్లాడారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చెప్పిన మాట లను నెరవేర్చా లని, స్కిల్డ్, సెమి స్కిల్డ్, వేతనా లను జీవో నెంబర్ 7 ప్రకారం అర్హులైన వారం దరికీ ఇవ్వాలని, అన్ని డిమాండ్ల సాధనకు ప్రభుత్వం ముందుకు రావాలని లేకుంటే నిరవధిక సమ్మె ఉధృతం చేస్తామని కార్మికులంతా మరింత ఐకమత్యంగా పోరాటాల్లో పాల్గొనాలని కోరారు. **నందికొట్కూరు టౌన్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్మికులు నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య, రాజారావు, నాగరాజు, అబ్దుల్ బషీత్, విజయ్ కుమార్, సల్వాది నాగన్న, నాగార్జున, శ్రీను, చెరుకు శ్రీనివాసులు, మాదన్న, గురుమూర్తి, కాటేపోగు నాగన్న, సుశాంతమ్మ, చంద్రకళ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర 7వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు. నూతన సంవత్సరంలోనైనా సమస్యలు పరిష్కరిం చండి అంటూ నిరసన తెలుపుతూ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగురాజు, జోసెఫ్, పెద్ద నాగరాజులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు తిమయ్య, నాగన్న, మోహన్, సురేష్, దానమయ్య, రవి, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో అంగన్‌వాడీల నిరసన



ఆత్మకూరు : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



పాములపాడు : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

5వ పేజీ తరువాయి.. ఆత్మకూరు : పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన తెలుపుతూ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్, మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, సిఐటియు నాయకులు సురేంద్ర, స్వాములు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు కోలాటాలతో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొ ని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **పాణ్యంలో** దీక్ష శిబిరంలో అంగన్ వాడీలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఆటపాటలతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో నిరసన తెలిపారు. యూనియన్ నాయకురాలు అంగన్వా డీలు ఆయాలు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలో అంగన్వాడీలు సమ్మెను 21వ రోజు కొనసాగించారు. నాయకులు పద్మావతి, త్రివేణి, రేణుక, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, లీలావతిల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు పి దావీదు, నాయ కులు మాట్లాడారు. **వెలుగోడు :** మండలంలో నిరవధిక సమ్మెను అంగన్వాడీలు కొనసాగించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, మండల సిఐటియు అధ్యక్షులు వి నాగమోహన్, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, సుమిత్రమ్మ, రవణమ్మ, అనిత, రామతులసమ్మ మాట్లాడారు.



పగిడ్యాల: :కోలాటలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు



బనగానపల్లె రూరల్: గంధం రాఘవరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



పగిడ్యాల : మండల శివానందరెడ్డి సతీమణి ఉమాదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



చాగలమర్రి : పాత బస్టాండ్ లో కేక్ కోసం సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

5వ పేజీ తరువాయి..

బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజల ఘనంగా నిర్వహించారు. ప్రజలు బంధువులకు, నాయకులకు అభిమానుల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వీధుల్లో తిరుగుతూ తమ స్నేహితులకు గ్రీటింగులు పంపిణీ చేసి చాక్లెట్లు ఇస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాట్ల శ్రీరాములు యాదవ్‌కు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిలు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండటంతో పట్టణంలో వేడుకలు సప్పగా సాగాయి. **బనగానపల్లె రూరల్:** మండలంలోని వివిధ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు తమ ఉన్నత అధికారులకు నూతన సంవత్సర దినోత్సవం వేడుకలను తెలిపారు. మండలంలోని పలుకూరు గ్రామంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డిలకు పలుకూరు, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **రుద్రవరంలో** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎర్రగుడి దీన్నే గ్రామంలో వైసిపి సీనియర్ నాయకుడు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమా నులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. **పగిడ్యాల :** నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఎంపీడీవో వెంకటరమణ, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్ర రెడ్డి, సమత యశోదరలు జడ్పిటిసి పుల్యాల దివ్యకు, ఎంపిపి మండ్ల మల్లేశ్వరికి, పగిడ్యాల పెరుమాళ్ళ శేషన్నకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మాపురంకు చెందిన టిడిపి నాయకులు షమీన్ నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మండల శివానందరెడ్డి అల్లూరు గ్రామమైన ఇంటికి వెళ్లి మాండ్ర దంపతులైన మాండ్ర శివానంద రెడ్డికి, ఉమాదేవికి పుష్పగుచ్చాలి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. **నందికొట్కూరు:** మాండ్ర శివానందరెడ్డి స్వగ్రామం అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొ ట్కూరు ఇన్చార్జి గౌర్ వెంకట్ రెడ్డికి నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, బిజినవేముల గ్రామ ఐ టీడీపీ నాయకులు మద్దిలేటి, అనంతరం బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి, మాసుంబాష, కిషోర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాండ్రా శివానందరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తిని ఇవ్వాలని పేర్కొన్నారు. **చాగలమర్రి :** మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిటికిటలాడాయి. స్థానిక మెయిన్ బజార్, పాత బస్టాండు కాలనీలో టిడిపి కార్యాలయంలో, బాహుబలి కాలనీలోని వైసిపికార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నాయకుల ఇళ్ల వద్ద అభిమానులు కార్యకర్తలతో కోలాహలం నెలకొంది. నియోజకవర్గంలోని అధిష్టానానికి కలవడానికి ఆయా పార్టీల నాయకులు భారీ సంఖ్యలో వాహనాలలో తరలి వెళ్లారు. **నందికొట్కూరు :** మండలంలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా సంజీవ నగర్ కాలనీలోని రేవ. శ్యామ్ విక్టర్ ఏసుక్రీస్తు సందేశాన్ని వివరించారు. అనంతరం కార్యక్రమానికి ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, హాజరయ్యి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రెసిడెంట్ డి.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జి. ఎల్ల నాగన్న, ట్రెజరర్ దానమయ్య, సలహాదారుడు ఏ రాజు, జి మున్నయ్య, నాగ మద్దయ్య తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామున్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలను జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరివెంట మాజీ జెడ్పిటిసి నెంబర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, వైసీపీ పబ్లిక్ వింగ్ అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సున్నిపెంట గ్రామంలో సున్నిపెంట గ్రామ ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగా తెలుపుతూ ఆయుం రోగ్యాలతో అనందంగా ఉండాలని తహశీల్దార్ రాజేంద్రసింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పలువరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైల మండలం సిఐ దివాకర్ రెడ్డిని, సున్నిపెంట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ గంగయ్య యాదవ్‌నుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు మునిపాటి చిన్న మారెన్న ఉన్నారు. శ్రీశైలం మండల సిఐటియు అధ్యక్షుడు దర్శనం నాగరాజు మాట్లాడుతూ శ్రీశైలం మండల ప్రజలు, కార్మికులు అన్ని డిపార్ట్మెంట్స్ అధికారులు నూతన సంవత్సరం నుండి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ సుండిపెంట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

డోన్: డోన్‌లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి అధికారులు, ప్రధాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రాగటి రాజశేఖర్‌రెడ్డి, కమలాపురం సర్పంచి ఆర్.అర్జున్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



కలెక్టర్‌ను కలిసిన మాండ్ర శివానంద రెడ్డి , టిడిపి నాయకులు



రుద్రవరంలో ..శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



శ్రీశైలం ప్రాజెక్ట్ : అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిపిఎం, సిఐటియు నాయకులు



కలెక్టర్ కలిసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



బిసివై పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దాట్ల శ్రీరాములకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు అభిమానులు నాయకులు

ఎస్‌పికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు

